# పలుగూ, పారా పట్టిన కలెక్టర్

- ఇంకుడుగుంత తవ్వి వర్షపు నీటిని ఒడిసి పట్టి!
- వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకే ఇంకుడు గుంతలు
- కలెక్టర్ జితేష్ వి.పాటిల్







**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** బూర్గంపాడు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. శనివారం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బూర్గంపాడు మండలంలో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా జల్ సంచెయ్ జెన్ భాగీ దారిలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం, వసతి గృహాలు, ఆసుపత్రులు, పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు. కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన, అధికారులు తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే..వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకించవచ్చు. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు,గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు. ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు.ఇంకుడు గుంత యొక్క కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు,ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిధిలాల వ్యర్థాలు,చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు. పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా,పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా




అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు, రెండు తరగతి గదులు జన్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు ను ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి ని కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని పిహెచ్సి సెంటర్, నాగినేని ప్రోలు లోని హైస్కూల్, అంగన్వాడీ సెంటర్లను కలెక్టర్ స్వయంగా పలుగు,పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు. అనంతరం కలక్టర్ నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని పరిశీలించి,లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును కూడా పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాక లోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డి, సిడిపిఓ రేవతి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు మాజీ జడ్పీ చైర్మన్ చేకూరి కాశయ్య కాంస్య విగ్రహావిష్కరణ

**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర వ్యవసాయ శాఖ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చేకూరి కాశయ్య కాంశ్య విగ్రహావిష్కరణ జరగనుంది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జడ్పీ మాజీ



చైర్మన్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, జడ్పీ మాజీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖరరావు, తాళ్లూరి వెంకటేశ్వర రావు, డాక్టర్ సామినేని రాఘవులు, తాళ్లూరి పంచాక్షరయ్య, ఖమ్మం గురు దక్షిణ ఫౌండేషన్ చైర్మన్ జి. శంకరయ్య, విగ్రహ దాత పారిశ్రామికవేత్త చావా వేణు మాధవ్ పాల్గొంటారు




నవభూమి
జిల్లా అనుబంధం
04 మే,2025 ఆదివారం పేజీలు:8
www.epaper.navabhoomi.in


# కమ్యూనిస్టు యోధుడు, ప్రముఖ న్యాయవాది గురుప్రసాద్ మృతి

- సంతాపం తెలిపిన పువ్వాడ, కూనంనేని
- నేడు కొత్తగూడెం మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత



ఆళ్ల గురుప్రసాదరావు

**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ యోధులు, ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావు (93) అనారోగ్యంతో శనివారం విశాఖపట్నంలో మృతి చెందారు. గురుప్రసాదరావు మృతి పట్ల సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు, కొత్తగూడెం తాలూకాకు అనేక దశాబ్దాలపాటు కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించి ప్రజలకు, కార్మికవర్గానికి, రైతాంగానికి గురుప్రసాద్ సేవలందించారని, పాల్వంచ, కొత్తగూడెం, పినపాక,



సిపిఐ నాయకులతో గురుప్రసాదరావు (ఫైల్ ఫోటో)

బూర్గంపాడు, భద్రాచలం ప్రాంతంలో పార్టీ విస్తారణకు కృషిచేశారన్నారు. న్యాయవాదిగా అన్యాయానికి గురవుతున్న పేదవర్గాలకు అండగా నిలిచారని కొనియాడారు. ఆదివారం గురుప్రసాద్ మృతదేహాన్ని వైద్య విద్యార్థులకు పరిశోధన నిమిత్తం కొత్తగూడెం ప్రభుత్వ వైద్య కళాశాలకు అప్పగించనున్నట్లు కూనంనేని తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానుల సందర్శనార్థం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో గురుప్రసాద్ పార్థివదేహాన్ని ఉంచనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు

# ఘనంగా 66వ ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం రూరల్, నవభూమి, మే 3:** ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఏదులాపురంలో అఖిల భారత యువజన సమాఖ్య( ఏఐవైఎఫ్) 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఏఐవైఎఫ్ పతాకాన్ని రాష్ట్ర సమితి సభ్యుడు ఘనపారపు ఉపేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ... యువత దేశానికి వెన్నుముక అని, సమాజంలో జరిగే అన్యాయాలపై గళమెత్తి నినదించాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్య, ఉపాధి, వైద్యం అనే అంశాలపై నిరంతరం పోరాటం చేసే యువజన సంఘానికి చెందిన ప్రతి ఒక్క యువకుడు ఒక మిలిటెంట్ నాయకుడిగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మెదకంటి చిన్న వెంకటరెడ్డి , జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, అఖిల భారత యువజన సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ నాయకులు వెంపటి సురేందర్, వెన్నం భాస్కర్, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి, గణపారపు నాగయ్య, గురవయ్య, శ్రీను, కోటయ్య, నాగయ్య, యువజన సంఘం సభ్యులు కిరణ్, ఉపేందర్, అఖిల్, రమేష్, రవి, సాయి, ప్రదీప్, సురేందర్, మహేష్, రఫీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో కాకర్లపల్లి వాసి హేమంత్ కర్ణాటకలో మృతి



**సత్తుపల్లి, నవభూమి, మే 3 :** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పరిమి శ్రీనివాసరావు, శ్రీలత దంపతుల కుమారుడు పరిమి హేమంత్ (24) కర్ణాటకలో గల చిందాసి మండలంలో ఓ ప్రైవేట్ కంపెనీలో ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని శుక్రవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు అతివేగంగా ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఒక్క గా నొఒక్క కుమారుడు, చేతికి అంది వచ్చిన తరుణంలో మరణించడంతో ఆ ఇంట్లో విషాదం నెలకొంది. మరణ వార్త వినగానే కుటుంబ సభ్యులు ఉప్పకూలిపోయారు. కాకర్లపల్లి గ్రామం అంతా విషాదఛాయలు కమ్ముకున్నాయి. అందరికీ సుపరిచితుడైన శ్రీనివాస్ రావు ఇంట్లో మరణ వార్త తెలియగానే గ్రామంలో ఉన్న అందరూ ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. కుటుంబసభ్యులు కర్ణాటక చేరుకొని మృతదేహాన్ని కాకర్లపల్లికి తీసుకువచ్చారు

## మైనర్ డ్రైవర్ల తల్లిదండ్రులకు వేయి రూపాయలు జరిమానా

### - ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం క్రైం, నవభూమి, మే 3:** మైనర్లకు వాహనాల ఇచ్చినందుకు ఏడుగురు మైనర్ల తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా వాహనాలు నడుపుతూ మైనర్లు పట్టుబడగా వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచామన్నారు. 4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి బి. నాగలక్ష్మి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనం నడిపిన మరో వ్యక్తి కి రెండు వేల ఐదు వందల రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు

## తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మంనగరం, నవభూమి, మే3:** తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు కలిసి విస్తృత పర్యటన చేశారు. తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామ మాజీ సర్పంచ్ బోడా మంచ నాయక్ తండ్రి కొన్ని రోజుల క్రితం మరణించగా, వారి ఇంట్లో చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

ఇస్లావత్ తండా లో ఇస్లావత్ కిషన్ కుమార్తె వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల కృష్ణ, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా, నాయకులు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు బోడా రవి తదితరులు పాల్గొన్నారు





# పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలు తగ్గించవచ్చు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రైతులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటలను సాగు చేయాలి
- ఈదురు గాలులు, అకాల వర్షాలతో దెబ్బతిన్న బొప్పాయి తోటలను పరిశీలించిన మంత్రితుమ్మల

**ఖమ్మం/ రఘునాథపాలెం, నవభూమి, మే 2:** పంట మార్పిడి విధానంతో అకాల వర్షాల నష్టాలను తగ్గించవచ్చని, అకాల వర్షాల వల్ల దెబ్బతినని ఆయిల్ పామ్ వంటి లాభాసాటి పంటను రైతులు సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండలం సూర్య తండాలో గురువారం నాటి అకాల వర్షం, తీవ్రమైన గాలులకు దెబ్బతిన్న బొప్పాయి తోటలను, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 25 వేల ఎకరాలలో పంట నష్టం జరిగిందని, గత రెండు, మూడు రోజులుగా కురిసిన రాళ్ల వాన, అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలపై కలెక్టర్లు నివేదికలు పంపారని మంత్రి తెలిపారు.

అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తాత్కాలిక సహాయం అందిస్తూ, ఏప్రిల్, మే నెలలో వచ్చే రాళ్ళ వానలకు పంట నష్టపోకుండా ఉండాలంటే ఆ కాలంలో తగిన పంటలు సాగు చేయాలని మంత్రి తెలిపారు. బొప్పాయి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలు నష్టపోతున్నాయని, ప్రభుత్వం అందించే పరిహారం సరిపోవడం లేదని, రైతు నష్టపోకుండా ఉండాలంటే పంట కాలం, పంటలు మార్చుకోవాలని మంత్రి సూచించారు. ఆయిల్ పామ్ వేసిన రైతులు అకాల వర్షాలతో నష్టపోవడం లేదని, రైతులందరూ ఆలోచన చేసి లాభసాటి పంటలు సాగు చేయాలని అన్నారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అమలు చేయాలని అన్నారు. నష్టం జరిగిన రైతులకు తాత్కాలికంగా ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని, భవిష్యత్తులో ఇటువంటి నష్టాలు జరగకుండా చూసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- రైతు సంఘ జాతీయ కన్వీనర్ కచ్చల రంగారెడ్డి,
- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య

**దమ్మపేట మే 3 నవభూమి:** ఈనెల 25,26 న జరగనున్న అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభను జయప్రదం చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘ జాతీయ కమిటీ కన్వీనర్ కచ్చేల రంగారెడ్డి, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. దమ్మపేట మండలం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయం వద్ద అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా మహాసభ విజయవంతం పై ఆహ్వాన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ కమిటీ కన్వీనర్ కెచ్చేల రంగారెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య లు మాట్లాడుతూ.జాతీయ మార్కెటింగ్ విధానాలది పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయని, సామాన్య ప్రజలకు ఏది అందుబాటులో లేదని, రాష్ట్ర వ్యవసాయ రంగానికి తీరని లోటు అని రాష్ట్ర వ్యవసాయ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన వేతనం చెల్లించకపోవడం వలన ఇతర రాష్ట్రాలకు వెళ్లి వెట్టి చాకిరి చేసే పరిస్థితి నెలకొంది అని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇతర రాష్ట్రాలకు వెళ్లి వలస పని విధానాన్ని అరికట్టి రాష్ట్రంలోనే వ్యవసాయ కూలీలకు సరైన కూలి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలకు వలస పనులకు వెళ్లి 700 మంది కూలీలు చని పోవటం జరిగింది. ఇంటి యజమాని చనిపోవడం వల్ల




వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం బహుళ జాతీయ కంపెనీలకు సొత్తుగా మారాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పది సంవత్సరాల పరిపాలన నియంత పాలనైందని, ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారు. గెలిచిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం కాలేదన్నారు. ఈ దుర్మార్గమైన పాలన రాష్ట్రంలో జరుగుతుందని దుయాపట్టారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం సి ఎల్ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే రవి,జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి కిషోర్, ఆమర్లపూడి రాము, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు కవయిత్రి భాగ్యలక్ష్మికి ఆహ్వానం



**ఖమ్మం, నవభూమి మే 3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరులో ఈ నెల 10, 11 తేదీలలో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 148వ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు, సాహితి పట్టాభిషేక మహోత్సవానికి ఖమ్మం జిల్లా నుండి కవయిత్రి, రచయిత సిద్ధగాని భాగ్యలక్ష్మికి శ్రీశ్రీ కళావేదిక సంస్థ అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా కవయిత్రి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ తెలుగు సాహితీ సంబరాలకు తనను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా ఉందని, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## నేడు విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక

**ఖమ్మం నవభూమి మే 2:** విశ్వకర్మ కమ్యూనిటీ ఫౌండేషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లోని శ్రీశ్రీశ్రీ హొటల్లో ఆదివారం విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు వేదాస్ జిల్లా అధ్యక్షులు చిన్నోజు పుల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత విశ్వబ్రాహ్మణ వధూవరుల పరిచయ వేదికలో విశ్వబ్రాహ్మణులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పెళ్లి కావలసిన వధూవరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మధ్యాహ్నం 2 గంటల నుండి నిర్వహించనున్న ఈ వివాహ పరిచయ వేదికలో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి స్వయంగా వధూవరులు వారి తల్లిదండ్రులు, బంధువులు అధిక సంఖ్యలో హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలోనీ విశ్వబ్రాహ్మణులు తమ పిల్లలకు అనుకూలమైన వధూ వరులకై ఈ ఆత్మీయ వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు.

## మొదలైన ఇంకుడు గుంతల తవ్వకాలను ప్రోత్సహిస్తున్న ఎంఈఓ ప్రభు దయాల్



**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** వర్షపు నీటి సంరక్షణ నిమిత్తం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా ప్రతి పాఠశాలలో ఇంకుడు గుంత తవ్వించాలనే ఆదేశాలతో కొత్తగూడెం మండలంలో ఇంకుడు గుంతల నిర్మాణం మొదలై శనివారం 3 పాఠశాలల్లో నిర్మించబడినట్లు ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్ తెలిపారు. కాగా, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నెహ్రూ బస్తీ పాఠశాలలో హెచ్ఎం అయిన శివప్రసాద్ స్వయంగా, స్వచ్ఛందంగా ఇంకుడు గుంత నిర్మాణాన్ని పూర్తి చేసినందున ఆయనను అభినందిస్తూ శివప్రసాద్ కి ఎంఈఓ నూతన వస్త్రాలను బహుకరించారు. పాఠశాల పట్ల తనకు ఉన్న అంకితభావానికి యంఇఒ హర్షం వ్యక్తం చేశారు

## కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ: అభినందించిన ఏసీపీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** బెల్లంపల్లి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 2024-2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవతరగతి పరీక్ష ఫలితాలలో కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు వావిలాల సాయి 558/600,బోడకుంట వర్ష 553/600 సాధించారు.

## ఎన్టీఏ-నీట్ (యూజీ) పరీక్ష కేంద్రాల వద్ద

# సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు

- ఎన్టీఏ-నీట్ (యూజీ) పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలు
- పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు, పరిసరాలలో పోలీస్ పెట్రోలింగ్
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్
- ఖమ్మంనగరంలోని నీట్ పరీక్షా కేంద్రాలు ఇవే!

**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 3:** నేడు ఆదివారం ఖమ్మం కమిషనరేట్ పరిధిలో నిర్వహించే ఎన్టీఏ-నీట్ (యూజీ)-2025 పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద మధ్యాహ్నం 12.00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**ఎన్టీఏ-నీట్ (యూజీ) పరీక్ష కేంద్రాలు ఇవే!**

1) ఎస్ ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, ఎన్టీఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

2 ) ప్రభుత్వం హై స్కూల్, శాంతి నగర్, చర్చి కంపౌండ్, మిషన్ హాస్పిటల్ సమీపంలో, ఖమ్మం.

3) ప్రభుత్వ హై స్కూల్, ఎన్ఎస్సి కాలనీ, ఎన్ఎస్టి రోడ్, నిర్మల్ హృదయ్ స్కూల్ సమీపంలో, ఖమ్మం.

4) ప్రభుత్వం మహిళ డిగ్రీ కాలేజ్, రాధాకృష్ణ బ్లాక్, రైల్వే స్టేషన్, ఖమ్మం.

5) యూనివర్శిటీ పిజి కాలేజ్ ఫర్ ఉమెన్, ఎన్టిఆర్ సర్కిల్, ఇల్లందు రోడ్డు, ఖమ్మం.

6) కేంద్రీయ విద్యాలయం, కరుణగిరి సమీపంలో, పోలేపల్లి, ఖమ్మం రూరల్.

## ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి పనులకు

## శంకుస్థాపనలు చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు





**ఖమ్మం/ముదిగొండ, నవభూమి, మే3:** శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు భట్టి విక్రమార్క మల్లు ముదిగొండ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన లు చేశారు.
ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బాణాపురం గ్రామం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా గ్రామం వరకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు పనులకు, నాచెపల్లి గ్రామం నుంచి బాణాపురం తండా వరకు ఆరు కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి బిటి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి, మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న 84 అంతర్గత రోడ్ల పనులకు, రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పాల శీతలీకరణ కేంద్ర ప్రహారీగోడ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అభివృద్ధి పనులు త్వరితగతిన ప్రారంభించి, నాణ్యతతో రాజీ పడకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాస రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల కోసం వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన

- కేసు నమోదు చేసిన పోలీసులు

**జూలూరుపాడు, మే 03 (నవభూమి ప్రతినిధి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన లబ్దిదారుల ఎల్ 1 లిస్ట్ ప్రకారం ముగ్గురు అధికారులు గ్రామాలలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు గత రెండు రోజులుగా సర్వే నిర్వహిస్తున్నారు. శనివారం బేతాళ పాడు గ్రామ పంచాయతీ పరిధిలోని రేగళ్ళ తండాలో అర్హుల జాబితాలో మా పేర్లు లేవని నిరసన వ్యక్తం చేస్తూ వాటర్ ట్యాంక్ ఎక్కి ఆందోళన చేపట్టారు. పోలీసుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన విరమించి అధికారులతో చర్చించటానికి రావాలని విజ్ఞప్తి చేశారు.తక్షణమే తమ పేర్లు ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాలో చేర్చాలని లేని యెడల వాటర్ ట్యాంక్ పై నుండి దూకి ఆత్మహత్య చేసుకుంటామని బెదిరించినారని తెలిపారు. బ్రతిమిలాడినా దిగకుండా విధులకు ఆటంకం కలిగించిన బేతాళ పాడు పంచాయతీకి చెందిన ఏడుగురు వ్యక్తులు చౌడం వెంకటేశ్వర్లు,బానోతు కళ్యాణ్,బానోతు కవిత, ధారావతు నాగమణి, బానోతు బిందు,బానోతు సునీత,ధారావత్ బాబు అనే వ్యక్తులపై పంచాయతీ సెక్రెటరీ షేక్ ఇస్మాయిల్ ఫిర్యాదు మేరకు జూలూరుపాడు ఎస్.ఐ. రవి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



## ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచనల చేశారు. ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్ద అన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని,ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్.ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చున్నారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు,చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు.ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు

## బిజెపి పాల్వంచ పట్టణ అధ్యక్షులుగా రాపాక రమేష్



**పాల్వంచ టౌన్ మే 3 నవభూమి ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ అధ్యక్షులుగా రాపాక రమేష్ నియమితులయ్యారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా, పోలింగ్ బూత్ అధ్యక్షులు క్రియాశీలక సభ్యుల ఎన్నిక అనంతరం పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా రాపాక రమేష్ ను జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమించినట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ అన్ని వర్గాల ప్రజలను బిజెపి పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం గా అహర్నిశలు పనిచేస్తానని పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఐఎన్ టియూసి ఆవిర్భావ దినోత్సవం

**రామకృష్ణాపూర్-నవభూమి-** ఐఎన్ టియూసి 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక యూనియన్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎన్ టీయూసి యూనియన్ నాయకులు తేజావత్ రాంబాబు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బుచ్చయ్య యూనియన్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు

# అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు

- **రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మంనగరం, నవభూమి, మే 3:** నగర అభివృద్ధి లో రాజీపడేది లేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని 49 వ డివిజన్ మామిల్లగూడెం లో రూ. 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసిరోడ్లు, స్మార్ట్ డ్రైన్ లు, 7వ డివిజన్ టేకులపల్లిలో రూ. 40.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్మార్ట్ డ్రైన్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభివృద్ధి కార్యక్రమాలు పాత పద్ధతిలో కాకుండా భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. నిర్మాణం చేసేప్పుడు కార్పొరేటర్లు, డివిజన్ పెద్దలు వాటి నిర్మాణంలో నాణ్యత లేకపోతే కమీషనర్ కు సమాచారం ఇవ్వాలని మంత్రి తెలిపారు. నిర్మాణం సరిగ్గా జరగకపోతే నీరు నిలవడం జరిగి ఈగలు, దోమలు వ్యాపించి రోగాలు దరి చేరతాయని అన్నారు. ఖాళీ స్థలాల యజమానులు శుభ్రం చేయించుకోవాలని లేనిచో నగర పాలక సంస్థ నుంచి నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ఖమ్మం నగరం ఆనందమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. రోడ్లపై గుడులు, మసీదులు, చర్చ్ లు నిర్మిస్తే వాటి పై మొదటిలోనే చర్యలు తీసుకోవాలన్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ పనులు చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు









# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

- **1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి**
- **ఏరియాల సమీక్షలో సింగరేణి ఛైర్మన్ బలరామ్**

**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి** :'ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని,1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్,ఎండీ ఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఆయన ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని ఛైర్మన్ సూచించారు. ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని, ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా, నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు,డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ,పర్సనల్) కె.వెంకటేశ్వర్లు,జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు



# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు
- పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలి
- ఖమ్మం ఖిల్లా రోప్ వే రోడ్డు సాధ్యమైనంత విస్తరించాలి
- జూన్ 2026 వరకు ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు పూర్తి
- ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి తుమ్మల

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**









**ఖమ్మం నవభూమి బ్యూరో, మే 3:** ఖమ్మం నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ధాన్యం కొనుగోలు, మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, జాతీయ రహదారుల పురోగతి, వెలుగు మట్ల అర్బన్ పార్క్, పర్యాటక అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ మార్పుల మేరకు మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఖమ్మం నగర వాసులు మరోసారి ఇబ్బందులకు గురి కావద్దని ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు మంజూరు చేశామని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని మంత్రి ఆదేశించారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని మంత్రి తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. 3 లక్షల 50 వేల క్యూసెక్కుల వరద ఉధృతి తట్టుకునేలా 8.5 కిలోమీటర్లకు పైగా రిటైనింగ్ వాల్ రెండు వైపులా పూర్తి చేయాలని, ఇప్పటి నుండి సంవత్సర కాలంలోగా పనులు పూర్తి కావాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజేన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. నాగార్జున సాగర్ లో తెగిపోయిన యూ.టి వెంటనే పునః నిర్మించాలని అన్నారు. మే నెలలో ఆ పనులు ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. షటర్స్ దగ్గర ఏవైనా మరమ్మత్తులు ఉంటే చేపట్టాలని అన్నారు. మంచుకొండ లిఫ్ట్ దగ్గర హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు ప్రతిపాదించాలని అన్నారు. ఖమ్మం నగరం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్రింద 8.5 కిలో మీటర్ల మురుగు నీటి కాల్వ పూర్తి స్థాయిలో నిర్మించాల్సి ఉంటుందని అన్నారు. ఆక్రమణల తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాశ్వత ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. ఎస్టిపి ద్వారా శుద్ధి చేసిన మురుగు నీటినీ మనం ఖమ్మం నగరంలో గార్డెనింగ్, మొక్కల పెంపకం, ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్లపై మనకు కమాండ్ ఉండాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాక ధాన్యం కొనుగోలు సమస్యలు అధికంగా ఉన్నాయని, అకాల వర్షాలకారణంగా రైతులు నష్టపోతున్నారని, రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వాహనాలు అందుబాటులో ఉంచి, రైతులకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్భన్ పార్క్ లోజరుగుతున్న అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. రెగ్యులర్ గా పత్రికల్లో వార్తలు వచ్చేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఆర్ %ం% బీ, పంచాయతీ రోడ్లకు ఇరు వైపులా ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని అన్నారు. ఖమ్మం ఖిల్లా రోడ్డు సాధ్యమైనంత వరకు విస్తరించాలని అన్నారు. ఖిల్లా రోప్ వే పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అన్నారు. రోప్ వే స్టేషన్ దగ్గర వరకు ప్రయాణికులు వచ్చేలా చూడాలని మంత్రి సూచించారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ వరకు జాతీయ రహదారుల నుంచి సర్వీస్ రోడ్లు వచ్చేలా కృషి చేయాలని అన్నారు. ధంసలాపురం ఎగ్జిట్ దగ్గర రైల్వే లైన్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వైద్య కళాశాల నిర్మాణ శంకుస్థాపన త్వరలో జరుగుతుందని, ఖమ్మం జిల్లా ప్రధాన ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. జిల్లాలో అన్ని ఆసుపత్రుల పరిసరాలను పరిశుభ్రంగా చేయాలని, పాత సామాను పూర్తిగా తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి ప్రతి రోజు నిర్దేశిత లక్ష్యం మేరకు పనులు జరగాలని సంబంధిత ఏజెన్సీలకు సూచించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. నగరంలో జరిగే పర్యాటక అభివృద్ధి పనులకు విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి అవసరమైన పట్టా భూముల సేకరణ కోసం రైతులతో చర్చలు జరుపుతున్నామని, నాగార్జున సాగర్ భూములను అభివృద్ధి చేసి పరిహారంగా అందిస్తామని చెప్పి రైతులను ఒప్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

ఖమ్మం జిల్లాలో 351 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి ఇప్పటి వరకు 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర క్రింద 112 కోట్లు, సన్న రకం వడ్ల బోనస్ క్రింద 12 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించామని అన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ 29 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు రూపకల్పన చేశామని, నగర కార్పొరేషన్ నుంచి కూడా 3 కోట్ల నిధులు వచ్చాయని, సాయిల్ టెస్టింగ్ పనులు జరిగాయని కలెక్టర్ తెలిపారు. జూన్ 2026 వరకు పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ వెలుగుమట్ల అర్భన్ పార్క్ అభివృద్ధికి 3 కోట్ల నిధులతో బటర్ ప్లై పార్క్, చిల్డ్రన్ పార్క్, వాటర్ ఫౌంటెన్, బోటింగ్ పనులు మే నెలాఖరు వరకు పూర్తవుతాయని అన్నారు. హరిత నిధి ద్వారా వచ్చిన 1.28 కోట్ల నిధులతో పార్క్ 110 హెక్టార్ల భూమి ఫెన్సింగ్, ఇతరత్రా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వెలుగు మట్ల అర్భన్ పార్క్ లో ప్లాస్టిక్ పూర్తిగా నిషేదించామని అన్నారు. 4.5 కిలో మీటర్ల మేర సైకిల్ ట్రాక్ పూర్తి చేశామని అన్నారు. నర్సరీ లో కమ్యూనిటీ కిచెన్ నిర్మించామని అన్నారు. పులిగొండ్ల ఎకో టూరిజం, వెలుగు మట్ల అర్భన్ పార్క్ ను 8 వేలకు పైగా విద్యార్థులు పర్యటించారని తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్, మునిసిపల్, టూరిజం, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సివిల్ సప్లై, డి.ఆర్.డి. ఓ., ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పాల్వంచ మండల అధ్యక్షులుగా పోలోజు క్రాంతికుమార్



**పాల్వంచ టౌన్ మే 3 నవభూమి ప్రతినిధి–** భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల అధ్యక్షులుగా పోలోజు క్రాంతికుమార్ నియమితులయ్యారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా, పోలింగ్ బూత్ అధ్యక్షులు క్రియాశీలక సభ్యుల ఎన్నిక అనంతరం పాల్వంచ మండల అధ్యక్షునిగా పోలోజు క్రాంతికుమార్ ను జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమించినట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ అన్ని వర్గాల ప్రజలను బిజెపి పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం గా అహర్నిశలు పనిచేస్తానని పేర్కొన్నారు నాపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ రాముల వారిని దర్శించుకున్న, రాష్ట్ర సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్



**భద్రాచలం మే 3 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డి ఎస్ జగన్ కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. శనివారం నాడు తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన వారిని దేవస్థానం పర్యవేక్షకుడు సాయిబాబా మరియు అర్చక స్వాములు దేవస్థానం సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు నిర్వహించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఐటిడిఏ అదనపు పౌర సంబంధాల అధికారి జి.వెంకటరమణ, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించిన ప్రభుత్వం

### హర్షం వ్యక్తం చేసిన అంగన్వాడి ఉపాధ్యాయులు

**వీపనగండ్ల, మే 4 నవభూమి–** తెలంగాణ ప్రభుత్వం ఎండ తీవ్రత దృష్ట్యా అంగన్వాడి కేంద్రాలకు మే నెల 30 రోజులు వేసవి సెలవులు ప్రకటించారు. ఈ సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు ప్రభుత్వ సెలవులు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క సెలవులు ప్రకటించడం పైన కృతజ్ఞతలు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు, కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి డి. మురళి ప్రభుత్వ సెలవులు ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుగుణ బాయ్, డి సువర్ణ, కమల, ఎల్లమ్మ, మహేశ్వరి, ఆయా గ్రామాల అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# టెన్త్ రిజల్ట్స్‌లో టాప్ మార్క్స్ సాధించిన త్రివేణి విద్యార్థులను అభినందించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, నవభూమి మే 3:** 2025 పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రివేణి విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,సహకార మార్కెటింగ్,చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శనివారం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సహకారంతో విద్యార్థులు చేసిన ఉత్తమ కృషి ఫలితంగానే ఈ ఫలితాలను సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ మంత్రికి వివరించారు. కలెక్టర్ కార్యాలయంలో త్రివేణి పాఠశాల విద్యార్థులు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ను కలిశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ రిజల్ట్స్ లో విజయం సాధించిన విధంగా జీవితంలో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. నగరంలోని త్రివేణి పాఠశాలకు సంబంధించి పరీక్షకు హాజరైన విద్యార్థులలో 600 మార్కులకు గాను 587 మార్కులు సాధించి యు వి ప్రణవి టాప్ ప్లేస్ లో నిలిచారని అలాగే వరుసగా ఎస్.కె యాష్మీన్ 586, కే సరయు 584, పూజిత లక్ష్మి 582, జే లోహిత శ్రీ 581, మార్కులు సాధించి టాప్ ప్లేస్ లో నిలిచారని తెలిపారు. అలాగే 570 కి పైగా 9 మంది విద్యార్థులు 560 కి పైగా 20 మంది విద్యార్థులు 550 కి పైగా 38 మంది విద్యార్థులు 500 మందికి పైగా 140 మంది విద్యార్థులు ప్రతి ఇద్దరి విద్యార్థులలో ఒక విద్యార్థి 500 పైగా మార్కులు సాధించారని తెలియజేశారు. కాగా త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులు సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంకిత భావం గల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల నిరంతర పరిశ్రమ




కారణంగానే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని ఆయన అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ఎస్సి లో టాప్ గ్రేడుల సాధనకే పరిమితం కాక జాతీయస్థాయి పోటీ పరీక్షలైన ఐఐటి, నీట్, జె ఎస్ ఓ, ఎన్ టి ఎస్ సి ఒలంపియాడ్ వంటి రేపటి పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేలా పటిష్టమైన పునాదిని ఏర్పరుస్తుందని వారి ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు త్రివేణి పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా, అశోక్ , క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు వెల్డింగ్ ఫర్నీచర్ తయారీపై ప్రత్యేక శిక్షణ

■ **ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** గతంలో ఐ.టి.ఐ. వెల్డింగ్ ట్రేడ్‌లో శిక్షణ పొంది, ప్రస్తుతం వెల్డింగ్‌ను జీవనోపాధిగా ఎంచుకున్న జిల్లాలోని వివిధ మండలాల 20 మంది గిరిజన యువతకు, రుద్రంపూర్‌లోని ఐ.టి.ఐ. కాలేజీలో ఒక నెలపాటు బెడ్స్, టేబుల్స్, ఆఫీస్ చైర్స్ తయారీపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ ఎస్సీ ఏ స్కీం ద్వారా అమలు చేయబడుతోంది. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ జీతేష్ వి పాటిల్ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,కళాశాలలు, హాస్టళ్లకు అవసరమైన ఫర్నిచర్‌ను ఇప్పటివరకు ఇతర జిల్లాల నుంచి తెప్పించేవారు. ఇకపై ఈ అవసరాలను స్థానికంగా శిక్షణ పొందిన యువత ద్వారానే తీర్చే విధంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. అలాగే, ఇతర మండలాల్లో వెల్డింగ్ శిక్షణ పొందిన గిరిజన యువకులకు కూడా అవకాశాలు కల్పిస్తామని, శిక్షణ అనంతరం వారికి టూల్‌కిట్లు,అవసరమైన యంత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) విద్యా చందన,ఐ.టి.ఐ.కాలేజీ ప్రిన్సిపాల్ రమేష్,స్టాఫ్ సభ్యులు,ఎపియం (ఫాం) ఎల్.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ-షాదీ ముబారక్ చెక్‌ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం





**బూర్గంపాడు మే 3 నవభూమి:** పేదబిడ్డల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రజాప్రభుత్వం అడబిడ్డలకు సహాయర్థంగా అందజేస్తున్న కళ్యాణలక్ష్మీ – షాదీ ముభారఖ్ పథకాలకు సంబంధించి అర్హులైన 105 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1,05,12,180 లక్షల విలువగల చెక్కులను సంబధిత మండలస్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో సదురు లబ్ధిదారులకు సహాయక చెక్కులను అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు ప్రజానాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో సంబధిత మండల గౌరవ అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్ సి –స్ టి బి సి మైనారిటీ సంఘాల ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ఐ ఎన్ టి యూ సి, ఎన్ ఎస్ యూ ఐ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మండలంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ, తాటి









**అన్నపురెడ్డిపల్లి మే 3 నవభూమి:** మండలంలో మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, అబ్బుగూడెం (గ్రామం)లో పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సాయి వివాహం ఇటీవలే జరగగా వారి వద్దకు వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మర్రిగూడెం(గ్రామం)లో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, అప్పారావు, గార్ల నాన్న ఇటీవలే మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. అనంతరం బుచన్నగూడెం(గ్రామం)లో పలగాని పుల్లయ్య మనవడు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గెల పూజ, ములకలపల్లి మండల పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు, భారత రాంబాబు, కొత్తూరు వెంకటేశ్వరరావు, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, రాఘవులు, గోపాల్, వెంకటేష్, వేణు, చల్ల రాంబాబు, సుర, యాకుబ్, బాదుషా, భూపతి శ్రీను, మోహనరావు, క్రిష్ణ, లాల్లయ్య, బాలాజీ, సీతారాములు, సుధాకర్, యాలద్రి, నారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు


## జిల్లాలో టీవీవీపీ ఆస్పత్రులలో పెరిగిన ప్రసవాలు

- జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్
- డిసిహెచ్ఎస్, సూపరిండెంట్లు సమన్వయంతో మంచి ఫలితాలు

**కొత్తగూడెం మే 3 నవభూమి ప్రతినిధి:** జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వివిధ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రులైన భద్రాచలం, చర్ల, అశ్వారావుపేట, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ, ఇల్లందులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించారు. కలెక్టర్ వైద్యులకు అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలకు ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించి,స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు, రేడియాలజీ డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు ప్రభుత్వ అస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు, 24 గంటలు అందుబాటులో డాక్టర్లు, వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, గర్భిణీ స్త్రీలకు చేసే ఎఎన్సి,టిఫ్ఫా స్కాన్లు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు, కూలర్లు ఏర్పాటు చేశారు. వీటన్నింటి

ఫలితంగా ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. మణుగూరు ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో కేవలం ఎనిమిది డెలివరీలు కాగా, ఏప్రిల్ నెలలో 58 డెలివరీలు అయ్యాయి .జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో 300 ఉన్న





ప్రసవాల సంఖ్య ఏప్రిల్ నెలలో 400 కు చేరింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో సిజెరియన్ లేకుండా నార్మల్ డెలివరీల సంఖ్య అధికంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య చాలా తక్కువగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు 30 నుండి 40 వేలు ఖర్చువుతుంది.ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు, సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద గర్భిణీలు కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు

## సీతా రామ డిస్ట్రిబ్యూటరీలకు భూమి కోసం గ్రామసభ

**జూలురుపాడు, మే 03 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం మహబూబా బాద్ జిల్లాలలో లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించే ఉద్దేశ్యం తో చేపట్టిన సీతా రామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టింది. గోదావరి నది నుంచి 100 కి.మీ.ప్రధాన కాలువ పనులు పూర్తి అయ్యింది. జూలూరుపాడు మండలం వినోభానగర్ గ్రామం వద్ద లిఫ్ట్ నుంచి రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా సాగర్ జలాలను అనుసంధానం చేశారు.స్థానిక మండల రైతులు చెరువులు నింపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు.చెరువులు నింపుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు భూసేకరణ నిమిత్తం శనివారం గ్రామ సభలు నిర్వహించారు.జూలూరుపాడుతో పాటు పాప కొల్లు, గుండే పుడి, కాకర్ల గ్రామాలలో సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలంలో మొత్తం 277 ఎకరాల భూమి సేకరించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జె కాశయ్య,ఐ బి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ వంశీ,డిటి భరణి బాబు,జూలూరుపాడు ఆర్ఐ సిహెచ్



ఆదినారాయణ,పంచాయితీ కార్యదర్శి ఖాదర్ మియా,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కమ్యునిస్టు కెరటం ఆళ్ల గురుప్రసాద్ అస్తమయం

- శ్రద్ధాంజలి ఘటించిన సమీప బంధువు దొండపాటి



ఆళ్ల గురు ప్రసాద రావు

**జూలురుపాడు, మే 03 (నవభూమి ప్రతినిధి)-** 1980 వ దశకంలో కొత్తగూడెం డివిజన్ లో భారత కమ్యునిస్టు పార్టీ (సి పి ఐ) విస్తరణకు అభివృద్ధికి విశేష కృషి చేసిన వారిలో మొదటి తరం నాయకులు ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురు ప్రసాదరావు ఒకరు.ఆయన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం లో శుక్రవారం అస్తమించారు.సి పి ఐ పార్టీ కి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు గా పనిచేశారు.ఆయన ఈ ప్రాంతంలో కమ్యునిస్టు పార్టీ కి ఆయన కొండంత అండగా ఉండి పార్టీ కి నాయకత్వాన్ని తయారు చేశారు. ఆనాడు రాజకీయాలలో వివిధ పార్టీల మధ్య రాజకీయ గొడవలు కోర్టు కేసులు, పోలీస్ స్టేషన్ వ్యవహారాలలో తల మునకలయ్యేవారు. న్యాయవాదిగా ఆయన ప్రత్యేకత కలిగిన వ్యక్తి.ఎటువంటి



వ్యాజ్యానైన తన వాగ్ధాటి తో నెగ్గుకొచ్చేవారు. ఆయన గొప్ప వక్త,ఆయన ప్రసంగాలు ఆకట్టుకొనే విధంగా ఉండేవి. వృద్ధాప్యంలో కూతురు వద్ద వుంటున్నారు.గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. జూలురు పాడు మండలానికి ఆయనకు ప్రత్యేక అనుబంధం ఉంది.రాజకీయ పరంగానే కాక బంధుత్వం కలిగివున్నారు.తన మనుమరాలిని కాకర్ల గ్రామానికి చెందిన దొండపాటి నరసింహారావు కుమారుడు శ్రీనివాసరావు (వాసు) కు వివాహం చేశారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ కమ్యునిస్ట్ పార్టీలో నికార్సైన,నిబద్ధత కలిగిన నాయకుడు గా గురు ప్రసాదరావు పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఆయన మరణం ఎంతో బాధాకరమని కన్నీటి నివాళి అర్పించారు.సి పి ఐ పార్టీ జిల్లా నాయకులు చంద్ర నరేంద్ర కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు లకావతు గిరిబాబు శ్రద్ధాంజలి ఘటించారు

## కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్నది సాధించవచ్చు

### మదర్స్ ల్యాప్ విద్యార్థులను సన్మానించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి మే 03(నవభూమి ప్రతినిధి):** విలువైన సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే మీరు అనుకున్నది సాధించవచ్చుని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా శనివారం విద్యార్థులను ఎస్పీ రావుల గిరిధర్ సన్మానించి అభినందించారు. ఈ పాఠశాలకు చెందిన కే.సింధుశ్రీ 600 మార్కులకు గాను 574 మార్కులు సాధించి వనపర్తి జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కృష్ణారెడ్డి 538, అమృత 534 మార్కులు సాధించి ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు.14 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వామి వివేకానంద లాంటి మహాత్ములను ఆదర్శంగా తీసుకొని చదువుతోపాటు సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని, చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండి తల్లిదండ్రులను, పెద్దలను, గురువులను గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాప్ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ ఎండి.అబ్దుల్ ముబీన్ పాల్గొన్నారు

## ఉద్యోగ ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్‌సిని విడుదల చేయాలి: మంత్రి జూపాలిని కలిసిన, టీఎస్ యుటిఎఫ్ నాయకుల



**వీపనగండ్ల మే 4 నవభూమి-** ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్లకు పెండింగ్లో ఉన్న డిఏలు, పిఆర్సిని విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యటకశాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావును టీఎస్ యుటిఎఫ్ నాయకులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు డి కృష్ణయ్య రవి ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ,, ఇటివలే పదవి విరమణ పొందిన రిటైర్డ్ ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఆయన ఇంట్లో శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ బృందం ఆయనను కల్సి పలు ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు చర్చించమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి వెంటనే ప్రకటించేందుకు చొరవ తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్. రవి ప్రసాద్ గౌడ్, డి.కృష్ణయ్య జిల్లా నాయకులు శ్రీనివాసులు గౌడ్ ,చిరంజీవి, ఆర్ .రామన్ గౌడ్ జి.కృష్ణ, జిత్తేందర్,లక్ష్మణ్ గౌడ్,చిన్నస్వామి పాల్గొన్నారు

# శిల్ప మరణం బాధాకరం

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని



**ఖమ్మం రూరల్, నవభూమి, మే 3:** మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన తిప్పసముద్రం శిల్ప అనారోగ్యంతో చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరమని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని ఆరెకోడు గ్రామంలో తిప్పసముద్రం శిల్ప దశదిన కర్మ సందర్భంగా శనివారం శిల్ప చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శిల్ప భర్త ప్రజాశక్తి ఫోటోగ్రాఫర్ వెంకటరమణకు తన సానుభూతి తెలిపారు. మనోధైర్యాన్ని కలిగి ఉండాలని, ఇద్దరి పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.

**అద్దంకి తిరపతమ్మకు నివాళి**

మండలంలోని కాచిరాజుగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ అద్దంకి తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తిరుపతమ్మ భర్త మాజీ సర్పంచ్ తిరుమలయ్యతో సంభాషించారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో





సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్ రావు, మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్, నాయకులు ఆర్.ప్రకాష్, నందిగామ కృష్ణ, పీ.మోహన్ రావు, పొన్నం వెంకట రమణ, కారుమంచి గురవయ్య, పొన్నం భాస్కర్, పొన్నం మురళి, జక్కంపూడి కృష్ణ, పాపిట్ల సత్యనారాయణ, పద్మనాభుల సుధాకర్ రావు, సిలువేరు సత్యనారాయణ, సిలువేరు వెంకన్న, నాగేశ్వరరావు, మునిగంటి యాదగిరి, నవ తెలంగాణ సిబ్బంది కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడి నరసయ్య, వీరేష్, ఉపేందర్, ఏపూరి వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుంది

- రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి
- అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రంలో గడిచిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు



**వనపర్తి మే 03(నవభూమి ప్రతినిధి):** చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి తడిసిన వరి ధాన్యమును పరిశీలించిన అదనపు కలెక్టర్ వ్యవసాయ మార్కెట్, పౌరసరఫరాల శాఖ అధికారులకు తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలిఅకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొంటుందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు అన్నారు.శు క్రవారం రాత్రి ఆకస్మికంగా కురిసిన వర్షానికి చిట్యాల మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తడిచిపోయింది. శనివారం ఉదయం అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించి తడిసిన వరి ధాన్యమును పరిశీలించారు. వ్యవసాయ మార్కెట్, పౌరసరఫరాల శాఖ అధికారులకు తడిసిన వరి ధాన్యాన్ని ఆరబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షం కారణంగా కొనుగోలు కేంద్రంలో గడిచిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్ లు అందజేయాలని మార్కెటింగ్ శాఖ అధికారిని ఆదేశించారు.

# ప్రజలారా.. ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండి

**మహబూబాబాద్ టౌన్ మే 03, నవభూమి ప్రతినిధి:** ప్రజలారా ప్రభుత్వ పాఠశాలలను ఆదరించండని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోద్గుల గూడెం ప్రధానోపాధ్యాయులు ఎం. సత్యనారాయణ చారి పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలు అన్ని సామాజిక వర్గాల పిల్లలకు సమాన విద్యా అవకాశాలు కల్పిస్తున్న ఏకైక సంస్థలని ఆయన వివరించారు. ఉచిత మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, గ్రంథాలయాలు, సైన్స్ ల్యాబ్, శనివారం ప్రత్యేక కార్యక్రమాలు, క్రీడా మైదానం, స్కాలర్షిప్‌లు, ఉచిత వైద్య పరీక్షలు, ఐరన్ మాత్రల పంపిణీ, డ్రాయింగ్ బోధన, భాషలపై ప్రత్యేక దృష్టి, డిజిటల్ ప్యానల్ ద్వారా బోధన, బాలికలకు కరాటే శిక్షణ, పోటీ పరీక్షల శిక్షణ, క్షేత్ర పర్యటనల ద్వారా బోధన వంటి అనేక సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. 563 మార్కులతో కె. వేదావ్యాస్, బి. కళ్యాణి, 559 మార్కులతో బి. మాధురి, 555 మార్కులతో బి. విశాల్‌తో పాటు ఇతర విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తున్నారని, ఇది ఉపాధ్యాయులు, విద్యార్థుల కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచుకుని పిల్లలను ఇక్కడ చేర్పించి భాగస్వాములవ్వాలని కోరారు.